

లీకేజీతో ఎగిసి పడుతున్న మిషన్ భగీరథ నీరు

## వృథాగా మిషన్ భగీరథ జలం

*తలమడుగు మండలంలోని ఖోడద్ గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం నుంచి మిషన్ భగీరథ వాటర్ పైప్‌లైన్ లీకేజీ కారణంగా నీరు వృథాగా పోతుంది. దీంతో చుట్టు పక్కల గ్రామాల్లో నీటి సరఫరా ఆగిపోయే అవకాశం ఉందని, అధికారులు స్పందించి లీకేజీని అరికట్టాలని స్థానికులు కోరారు.*

*- తలమడుగు, అక్టోబర్ 15*



బాధితులకు నగదు అందిస్తున్న కండక్టర్

## నిజాయితీ చాటుకున్న కండక్టర్

ఉట్నూర్ రూరల్, అక్టోబర్ 15: మండలంలోని బస్‌డిపోల విధులు నిర్వహిస్తున్న కండక్టర్ సంగీత నిజాయితీ చాటుకున్నారు. మంగళవారం ఉట్నూర్ నుంచి మంచిర్యాలకు వెళ్తున్న బస్సులో ఉడుంపూర్‌కు చెందిన ప్రయాణికుడు ఓ కవర్ మర్చిపోయాడు. దీంతో కండక్టర్ సంగీత బాధితుడికి కవర్ ఇచ్చి నిజాయితీ చాటుకున్నారు. కవర్‌లో రూ.10 వేల నగదు, పాస్ బుక్‌లు ఉన్నాయి.

## రాయిసెంటర్‌ల సమస్యలు పరిష్కరించాలి

ఉట్నూర్ రూరల్, అక్టోబర్ 15: ఆదిలాబాద్ పిప్పల్ దారి( లింగుగూడ) గ్రామ గోండ్వానా పంచాయతీ రాయి సెంటర్ పరిధిలోని 84 గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు మంగళవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తాకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గోండ్వానా పంచాయతీ రాయిసెంటర్ జిల్లా సర్‌మేడీ మెస్రం దుర్గు, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడు దెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావు, పిప్పల్‌దరి రాయిసెంటర్ సర్‌మేడీ జుగ్నాక్ సంభు, మాజీ సర్పంచ్ కుంరం దౌలత్‌రావు, పెందూర్ గూడ సర్‌మేడీ కోట్నాక్ దేవ్‌షావు, మత్తడిగూడ సర్‌మేడీ పంద్రం మానిక్ రావు పాల్గొన్నారు.

## డీజే వాహనం దగ్ధం



కాలిపోతున్న డీజే మ్యాక్స్ వాహనం

బేల, అక్టోబర్ 15 : జైనథ్ మండలంలోని మేడిగూడ నుంచి బేలా వైపు వస్తుండగా జనరేటర్‌లో తలెత్తిన విద్యుత్ ఘాతంతో దేవాపూర్ సమీపంలో మంగళవారం డీజే మ్యాక్స్ వాహనం కాలిపోయింది. డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరికి ప్రాణాపాయం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడిగూడకు చెందిన మణికంఠ డీజే మ్యాక్స్ వాహనంలో ఉన్న జనరేటర్‌లో సంభవించిన విద్యుత్ ఘాతంతో మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన డ్రైవర్ వాహనాన్ని పక్కకు ఆపి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఈ ప్రమాదంలో డీజేతోపాటు వాహనం దగ్ధమైంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

















